# తెలంగాణలోనూ ఉత్తరాది ఫలితాలు

## - రాజస్థాన్ సీఎం

హైదరాబాద్, 8 మే 2024:

ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ భారతీయ జనతా పార్టీ ప్రభంజనం కొనసాగుతుందన్నారు రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని సెలబ్రిటీ కన్వెన్షన్, గగన్ పహాడ్ లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రవాసి సమ్మేళన్' పేరిట నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల పరిధిలో నివసించే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను గెల్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్ల నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజస్థాన్లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చిందని అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలంగాణలోనూ అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలతో ఇవాళ దేశం




సుభిక్షంగా ఉందని సీఎం భజన్ లాల్ శర్మ చెప్పారు. మోడీ తీసుకున్నటువంటి విప్లవాత్మకమైన ఆర్థిక విధానాలతో దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు.

**హైదరాబాద్ అభివృద్ధిలో మీరంతా భాగస్వాములు.. కొండా**

హైదరాబాద్ అభివృద్ధిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. 'ప్రవాసి సమ్మేళన్'లో భాగంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపు కోసం తరలి వచ్చిన రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి తెలంగాణ సంస్కృతిలో భాగమై భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తమ పెట్టుబడులు, వ్యాపారాలతో తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడంలోనూ వారి పాత్ర ఉందన్నారు. నరేంద్ర మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇవాళ గ్రామ గ్రామానికి చేరాయని, వాటిని ప్రత్యక్షంగా అందుకుంటున్న లక్షలాది మంది ప్రజలు నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ కు చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు %ఽ% చీఫ్ విప్ నారాయణ్ లాల్ పంచారియా, రాజస్థాన్ లోని అహోర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఛగన్ సింగ్ రాజ్పుతోహి, చేవెళ్ల పార్లమెంట్ కు చెందిన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కొండా సంగీత రెడ్డి ఎన్నికల ప్రచారం

హైదరాబాద్, 8 మే 2024:

చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి ప్రచారాన్ని ఉరకలెత్తిస్తున్నారు. బుధవారం ఉదయం ఆమె చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని మొదలుపెట్టారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని కలుస్తూ మే 13న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెండు లక్షల భారీ మెజారిటీతో పార్లమెంట్ లో అడుగుపెట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇద్దరు కూడా ప్రజా నాయకులని, స్వార్థంతో అవినీతి రహిత పాలన అందిస్తారని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను చేవెళ్లలో విజయవంతంగా అమలు చేయడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం అనివార్యమని సంగీతా రెడ్డి చెప్పారు. ఈ ప్రచారంలో చేవెళ్ల బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## తెలంగాణ బతుకుల్లో మార్పు రాలేదు

**- తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై**

హైదరాబాద్, 8 మే 2024:

తెలంగాణలో ప్రభుత్వ మారిన ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు భారతీయ జనతా పార్టీ తమిళనాడు అధ్యక్షులు అన్నామలై. గచ్చిబౌలి సంధ్యా కన్వెన్షన్ సెంటర్లో ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్ (ఫైట్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నామలై సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో లెట్స్ యునైట్ వికసిత్ భారత్ పేరుతో ముఖాముఖి అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన తెలంగాణ ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదు నెలల క్రితం తెలంగాణలో ప్రభుత్వం మారినప్పటికీ ప్రజల జీవన విధానంలో, అవినీతి పాలనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. అవినీతిలో, ప్రజలను దోచుకోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య ఎలాంటి తేడా లేదని అన్నామలై అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ముందు చూపు, దార్శనికతతో మన దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని ఆయన చెప్పారు. అవినీతికి తావు దేశంలో లేకుండా పాలన అందిస్తున్న ఘనత భారతీయ జనతా పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు సేవ చేయాలనే తపన ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని అన్నామలై కోరారు.

**మోదీతోనే దేశాభివృద్ధి - కొండా**

నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ సర్కారులోనే దేశాభివృద్ధి ఉందన్నారు ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. నరేంద్ర మోదీ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వరంగ బ్యాంకులన్నీ లాభాల బాటలో పయనిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడవ స్థానానికి చేరుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, విశ్వేశ్వర్ రెడ్డి గారి సతీమణి సంగీతా రెడ్డి. ఆయన సోదరి అనితా రెడ్డి, పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




